COMMUNIST PARTY OF INDIA (MARXIST)
Telangana State Committee
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం: తేది: 04.02.2021

# రైల్వే బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం
# రాష్ట్ర ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు సాధించాలి

కేంద్ర బడ్జెట్‌తో పాటు, రైల్వే బడ్జెట్‌లో కూడా తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. రాష్ట్ర విభజన హామీలను మరచి, రాష్ట్రానికి రావాల్సిన కేంద్ర పథకాలు, ఇతర ప్రత్యేక పథకాలకు ఈ బడ్జెట్‌లో ఎలాంటి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేసింది. పేదల పథకాలకు కోతలు పెట్టింది. ఇప్పటికైనా బీజేపీ, టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పార్లమెంట్ సభ్యులు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్ర అభివృద్ధికి రావాల్సిన నిధులను సాధించాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

రు.1లక్షా10 కోట్లతో ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు ఎలాంటి నిధులు కేటాయించలేదు. ఎంఎంటీఎస్ పొడిగింపుకు మరియు మెట్రో రెండవ దశకు నిధులు వస్తాయని ఆశిస్తే ఈ బడ్జెట్ నిరాశే మిగిల్చింది. గతంలో ప్రకటించిన మాచర్ల-నల్గొండ లాంటి అనేక పథకాలకు అవసరమైన నిధులు కేటాయించకుండా, కేవలం ఒకొక్క పథకానికి రు.1000లు మాత్రమే కేటాయించి రాష్ట్రాన్ని అవమానపరచింది. ఎన్నికలు జరగబోయే తమిళనాడులో మాత్రం మెట్రో పొడిగింపుకు రు.63వేల కోట్లు ప్రకటించి రాజకీయ లబ్ధిని పొందాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం చూస్తున్నది. కేంద్రం తెలంగాణకు అన్యాయం చేస్తుంటే రాష్ట్ర ఎంపీలు నిమ్మకునీరెత్తినట్లు ఉంటున్నారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరిగినా ముఖ్యమంత్రి కూడా నోరు మెదపడంలేదు.

ఇప్పటికైన బీజేపీ ఎంపీలు వీధి పోరాటాలు మాని, కేంద్రం తెలంగాణకు చేస్తున్న అన్యాయంపై పోరాడాలి. తమది పోరాట పార్టీ అని గొప్పలు చెప్పుకునే టీఆర్ఎస్ ఎంపీలు మరియు ముఖ్యమంత్రి తమ పోరాట పటిమను చూపించి తెలంగాణకు రావాల్సిన నిధులు వచ్చేట్లు గళం విప్పాలని సీపీఐ(ఎం) కోరుతున్నది.

(తమ్మినేని వీరభద్రం)
రాష్ట్ర కార్యదర్శి